నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 16 సెప్టెంబర్ 2024

తెలంగాణ ప్రాంతీయం

మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు

- మంత్రి కొండా

వర్ధన్నపేట్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (నినాదం) పవిత్ర హృదయంతో కూడిన ప్రతి మనిషికి ఈ భూమి యావత్తు ప్రార్థనా స్థలమేనన్న మహమ్మద్ ప్రవక్త మాటలు స్ఫూర్తిదాయకమైనవని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ అన్నారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవమైన మిలాద్ ఉన్ నబీ పండుగ (సెప్టెంబర్ 16) ను పురస్కరించుకుని మంత్రి సురేఖ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా మాలోత్ నెహ్రూ నాయక్ పుట్టినరోజు

దోర్నకల్ సెప్టెంబర్ 15(నినాదం న్యూస్) హైదరాబాద్ తాజ్ కృష్ణ హోటల్లో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఆధ్వర్యంలో దోర్నకల్ నియోజకవర్గ ముద్దు బిడ్డ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ డైరెక్టర్ మాలోత్ నెహ్రూ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మానుకోట పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మరియు ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఫైనాన్స్ కమిషన్ ఐఏఎస్ స్మిత సబర్వాల్, డైరెక్టర్లు సుధీర్ రెడ్డి, రమేష్ తదితరులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.

ఘనంగా గణేష్ మంట పాల వద్ద నృత్యం

అల్వాల్, సెప్టెంబర్ 15 (నినాదం న్యూస్) మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని శ్రీ సాయి సూర్య లోటస్ పా0డ్ కాలనీలోగణేష్ నవరాత్రి ఉచ్చవాలలో గణేష్ మండపం వద్ద చిన్నారులు చేసిన భారత నాట్యం భక్తులను చూపర్లను ఎంతగానో ఆకట్టుకుంది. గణేష్ ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు శ్రవణ్ రెడ్డి, రాజు గౌడ్, శ్రీనివాసరావు, నారాయణరెడ్డి, ప్రదీప్, శ్రీధర్ నరేందరరెడ్డి, శ్రీధర్ రెడ్డి, సతీష్, శ్రీనివాస రెడ్డి, భాస్కర్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా నిరుద్యోగులకు శుభవార్త

- మన అగ్రిటెక్ జాబ్స్ నోటిఫికేషన్ విడుదల

వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15(నినాదం న్యూస్) వ్యవసాయం ఆధునికరణ చేయడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన మన అగ్రిటెక్ సంస్థ ఎనుమాముల మార్కెట్ వరంగల్ ద్వారా రైతులకు అవగాహనా, సమాచారం అందించడం కొరకు గ్రామానికొక అభ్యర్థి పార్ట్ టైం, ఫుల్ టైం కొరకు మంగళవారం 17.09.20 24 నుండి శనివారం 21.09. 24 వరకు సెలెక్షన్స్ జరుగుతున్నాయని,. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని మన అగ్రిటెక్ సంస్థ ఎండీ రమేష్ ప్రకటనలో తెలిపారు.

అర్హత: ఇంటర్ పాస్, వయస్సు 35 సంవత్సరాల లోపు, టచ్ ఫోన్ తప్పనిసరని, స్థానిక గ్రామ నివాసై ఉన్న మహిళలకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని ఆయన అన్నారు. తమ వెంట తీసుకుని రావలసిన పత్రాలు ఆధార్ కార్డు, పాన్ కార్డు, 2 పాస్ ఫొటోలు, బ్యాంకు పాసుబుక్ ఒక సెట్ జిరాక్స్ పత్రాలు తీసుకొని రావలెను.

శాలరీ డీటెయిల్స్:
పార్ట్ టైం ఫుల్ టైం జాబ్ ని బట్టి శాలరీ ఉంటుందని అన్నారు.

చేయవల్సిన వర్క్:

సంస్థ నుండి వాట్సాప్ కాల్స్ ద్వారా వచ్చే వ్యవసాయ సమాచారాన్ని ఆ యొక్క గ్రామ రైతులకు తెలియచేస్తూ మోటివేషన్ చేయాలి.

గమనిక : సెలక్షన్ స్పాట్, ఒక గ్రామానికి ఒకరికి మాత్రమే అవకాశం, ముందు వచ్చి సెలక్షన్ ఐన వారిని ఫైనల్ చేయబడును. ఈ క్రింది అడ్రస్ లో సంప్రదించగలరు.

అపరాల యార్డ్, ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ వరంగల్

కాంటాక్ట్: www.manaagritech.com9

ప్రారంభానికి ముందే..

ధ్వంసం అవుతున్నరోడ్డు

- సిపిఐ మండల కార్యదర్శి అధరి శ్రీనివాస్

భీమదేవరపల్లి సెప్టెంబరు 15 (నినాదం న్యూస్) జాతీయ రహదారి సిద్దిపేట నుండి ఎలకతుర్తి వరకు వేస్తున్న రోడ్డు ప్రారంభానికి ముందే ధ్వంసమై ప్రయాణికుల ప్రాణాల మీదికి తెచ్చే పరిస్తితి ఏర్పడుతుందని సిపిఐ మండల కార్యదర్శి అధరి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కరీంనగర్ హనుమకొండ జాతీయ రహదారికి సంబంధించి మట్టిని భారీ వాహనలలో ఈ రోడ్డుపై తరలిస్తూ ప్రమాదాలకు కారణం అవుతున్నాయన్నారు. ఈ వాహనాలు నడిపే డ్రైవర్లు మితిమీరిన వేగంతో మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ వారికి ఎలాంటి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించకపోవడం వల్ల ఓవర్ లోడ్ తో మట్టిని తీసుకపోవడం వల్ల మట్టి రోడ్లపై పడి ప్రమాదాలకు కారణం

అవుతున్నాయని పేర్కొన్నారు. ఆ మట్టిని తీసుకపోవడానికి. పరిమితికి మించి మట్టిని తీసుకపోవడం దీనిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అని అన్నారు. గతంలో ప్రమాదాలు జరిగిన వీటిపై అధికారులు చూచి చూడనట్టు వ్యవహరిస్తున్నారు తక్షణము ఇలాంటి వాహనాలపై ఆర్టీవో అధికారులు పోలీస్ అదేవిధంగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డి మాండ్ చేశారు. గతంలోని విజ్ఞప్తి చేసిన ఎలాంటి పట్టింపు లేదు ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేసి అట్టి వాహనాలను అడ్డుకుంటామని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ హెచ్చరించారు.

ముల్కనూర్ లో మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

భీమదేవరపల్లి సెప్టెంబర్ 15(నినాదం న్యూస్): మహిళా కాంగ్రెస్ స్థాపించి 40 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండలంలోని ముల్కనూర్‌లో మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల స్వరూప సహా మహిళ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా ఇందిరా గాంధీ చిత్రపటానికి మహిళ నాయకురాల్లు నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వరూప మాట్లాడుతూ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ 40 ఏండ్ల క్రితం మహిళా కాంగ్రెస్ ను ప్రారంభించారని తెలిపారు. మహిళా సాధికారత, మహిళా చైతన్యం, రాజకీయాల్లో ఉన్నత పదవులు మహిళలకు ఇచ్చి గౌరవించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాదపాక శారద, బరావత్ కళావతి, మంజుల, స్వర్ణలత, శ్రీలత, స్వప్న, విజయ రెడ్డి, స్రవంతి, రమాదేవి, పద్మ, నరసమ్మ, యశోద, సరోజన తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

మహాముత్తారం, సెప్టెంబర్ 15(నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నల్లగుంట మీనాజీపేటలో మంకుర్తి సారయ్య అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉన్న పీడీఎస్ బియ్యాన్ని ఆదివారం రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వలు ఉన్నాయనే పక్కా సమాచారం మేరకు తాసిల్దార్ శ్రీనివాస్ ఆదేశాలతో దాడి చేసి పట్టుకున్నట్లు ఆర్ఐ భాస్కర్ తెలిపారు. 44 బస్తాల్లో 22 క్వింటాళ్ల బియ్యం స్వాధీన పరుచుకుని స్థానిక డీలర్ బుర్రి స్వప్నకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

శ్రీ నంది గణపతి మండపం వద్ద మహా అన్నదానం

జయశంకర్ భూపాలపల్లి, బ్యూరో, సెప్టెంబర్ 15(నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లిలో వినాయక నవరాత్రి వేడుకలను పురస్కరించుకోని శ్రీ రామలింగేశ్వర అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నంది గణపతికి ఘనంగా పూజలు చేశారు. ఆదివారం గ్రామస్తులు మహా అన్నదానం నిర్వహించారు. ఎస్ ఐ అశోక్ పాల్గొని అన్నదానం ప్రారంభించారు. వినాయక స్వామి కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామంలోని ప్రతీ కుటుంబం దినదిన అభివృద్ధి సాధించాలని నంది గణపతి స్వామిని వేడుకున్నారు. వందలాది మంది భక్తులు అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఒడ్డుల విజయ అశోక్ రెడ్డి, ఏక్కటి శ్యామల రెడ్డి, విరమళ్ళ వీరారెడ్డి, సంపత్ రెడ్డి, విజయ్, గ్రామస్తులు పాల్గొన్నారు.